


# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number TELTEL/2023/85680

సంపుటి : 3 | సంచిక : 226 | మార్చ్ 2 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

9490056011,9603969335


# వణుకు పుట్టిస్తున్న 'ఎస్టీ' అస్త్రం..

## ఖమ్మం అధికారుల మెడపై జాతీయ కమిషన్ కత్తి!

## "వారం రోజుల్లో రిపోర్ట్ ఇవ్వకపోతే ఢిల్లీకి ఈడ్చుకెళ్తాం"..






అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హుస్సేన్ నాయక్ వార్నింగ్.

కుర్చీలు కదులుతాయి.. జైలు ఊచలు లెక్కపెడతారు!

రెవెన్యూ యంత్రాంగంపై జాతీయ ఎస్టీ కమిషన్ సింహగర్జన.

కమిషన్ వస్తే ముఖం చాటేస్తారా?

బరితెగించిన అధికారుల భరతం పట్టనున్న కేంద్ర ప్యానెల్.

సస్పెన్షన్లు ఖాయం.. అట్రాసిటీ కేసులు తథ్యం!

బిక్కుబిక్కుమంటున్న అధికార యంత్రాంగం.

**మన దునియా,ఖమ్మం జిల్లా వెలుగుమట్ల:మార్చి 01**

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన బాధితుల కన్నీటి ఉప్పెన ఎట్టకేలకు ఢిల్లీ పీఠాన్ని తాకింది. దశాబ్దాలుగా సొంత జాగల కోసం పోరాడుతున్న పేదల ఆర్తనాదాలు విన్న జాతీయ ఎస్టీ కమిషన్.. ఖమ్మం అధికార యంత్రాంగంపై ఉరుములేని పిడుగులా విరుచుకుపడింది. బాధితుల కడగండ్లు స్వయంగా తెలుసుకునేందుకు వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ రాకతో.. స్థానిక అధికారుల బండారం బట్టబయలైంది. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న జాతీయ స్థాయి బాధ్యుడు వస్తే, కనీస సమాచారం ఇవ్వకుండా, అందుబాటులో లేకుండా పోయిన రెవెన్యూ అధికారుల తీరుపై ఎస్టీ కమిషన్ నిప్పులు చెరిగింది. బరితెగించిన అధికారుల వెన్నులో వణుకు పుట్టేలా, కుర్చీలు కదిలిపోయేలా హుస్సేన్ నాయక్ చేసిన సింహగర్జన ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.

## తెలంగాణ దేవాదాయ శాఖలో కొత్త అధ్యాయం : "ధర్మవాణి"తో సమస్యల వేగవంత పరిష్కారం

**మన దునియా,హైదరాబాద్: మార్చి 01**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మరో ముఖ్యమైన ముందడుగు పడింది. ఇటీవల తెలంగాణ దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హనుమంత రావు, "ధర్మవాణి" పేరుతో ప్రత్యేక వారాంత గ్రీవెన్స్ రెడ్రెసల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది రాష్ట్రంలో ఇప్పటికే నిర్వహిస్తున్న "ప్రజావాణి" తరహాలో ప్రతి వారం నిర్వహించబడే కార్యక్రమంగా ఉండనుంది.




(మిగతా 2వ పేజీలో..)

## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం



ఢిల్లీకి రాగానే అత్యవసరంగా సమావేశం కానున్న ప్రధాని మోదీ

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి వార్తలతో పెరిగిన ఆందోళన

రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక మంత్రులతో కీలక సమీక్ష

## కల్వకుంట్ల కవితను కలిసిన తారకరత్న భార్య అలేఖ్యారెడ్డి

ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు ఊరట లభించడంపై అలేఖ్య హర్షం

కవిత నివాసానికి వెళ్లి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపిన అలేఖ్య

నిజం గెలిచిందంటూ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కోర్టు నుంచి భారీ ఊరట లభించిన విషయం తెలిసిందే.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

పేదోడి కలను సాకారం చేస్తున్నా ప్రజా ప్రభుత్వం.

మంజూరు చేసిన ఇండ్లను త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

**మన దునియా,ఏటూరు నాగారంమార్చి 01**




అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ప్రజా ప్రభుత్వం పేదవారికి కలలను సాకారం చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్

2

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## తెలంగాణ దేవాదాయ శాఖలో కొత్త అధ్యాయం : "ధర్మవాణి"తో సమస్యల వేగవంత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

**ప్రతి సోమవారం నిర్వహణ.**

"ధర్మవాణి" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి డైరెక్టర్ ఆఫ్ ఎండోమెంట్స్ కార్యాలయంలో జరుగుతుంది. దేవాదాయ శాఖకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలు, పరిపాలనా ఇబ్బందులను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఇది ఒక వేదికగా పనిచేయనుంది.

**ఎవరు హాజరు కావచ్చు..?**

ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ ఉద్యోగులు, అర్చకులు, ఈఓలు (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు), డీసీలు (డిప్యూటీ కమిషనర్లు), ఏసీలు (అసిస్టెంట్ కమిషనర్లు) స్థాయి సిబ్బంది, అలాగే ఇతర సంబంధిత స్టేక్‌హోల్డర్లు హాజరై తమ సమస్యలను వినిపించవచ్చు.

**పరిష్కార విధానం.**

"ధర్మవాణి"లో వచ్చిన నిజమైన సమస్యలను తక్షణమే లేదా గరిష్టంగా వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారు. హెడ్ ఆఫీస్, డీసీ, ఏసీ, ఈఓ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అంశాలను క్లియర్ చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది. సమస్య పరిష్కారం అనంతరం దరఖాస్తుదారులకు సమాచారం అందజేస్తారు. ఏదైనా సమస్యను పరిష్కరించలేని పరిస్థితి వచ్చినప్పుడు, దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తామని అధికారులు పేర్కొన్నారు.

**లక్ష్యం, పారదర్శకత & నమ్మకం.**

దేవాదాయ శాఖలో పారదర్శకతను పెంచడం, సమస్యలను వేగంగా పరిష్కరించడం, అర్చకులు మరియు ఉద్యోగులలో నమ్మకాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. "ధర్మవాణి" ద్వారా శాఖలో సమన్వయం మెరుగుపడి, పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతుందని ఆశిస్తున్నారు. మొత్తానికి, ధర్మవాణి కార్యక్రమం దేవాదాయ శాఖలో సానుకూల మార్పులకు నాంది పలుకుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## కల్వకుంట్ల కవితను కలిసిన తారకరత్న భార్య అలేఖ్యారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఈ పరిణామం పట్ల ఆమె సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే దివంగత నందమూరి తారకరత్న అర్ధాంగి అలేఖ్యారెడ్డి .. కవితను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కవిత కుటుంబ సభ్యులతో కలిసి ఆమె విజయోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలేఖ్యారెడ్డి తన ఇన్ స్టాగ్రామ్ ఖాతాలో కవితతో దిగిన ఫోటోను షేర్ చేస్తూ ఒక ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. "నీ విజయం పట్ల చాలా సంతోషంగా ఉంది. నువ్వు నిరూపించుకున్నావ్.. నిజం వైపు నిలబడ్డావు.. చివరకు సాధించావు" అంటూ అలేఖ్య రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలోనూ అలేఖ్యారెడ్డి కల్వకుంట్ల కవితతో తనకున్న సుదీర్ఘ అనుబంధం గురించి సోషల్ మీడియాలో ప్రస్తావించారు. తమ స్నేహం గత 20 ఏళ్లుగా కొనసాగుతోందని, ఈ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు వచ్చినప్పటికీ తమ బంధం చెక్కుచెదరలేదని తెలిపారు. కవిత అంటే తనకు ఎంతో అభిమానమని, తామిద్దరం ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ తమ స్నేహం ఇలాగే కొనసాగాలని అలేఖ్య ఆకాంక్షించారు.

## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

రెండు రోజుల రాష్ట్రాల పర్యటన ముగించుకుని ఢిల్లీకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో.. దేశ అత్యున్నత నిర్ణయాక వ్యవస్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్)తో ఆయన భేటీ కానున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా వైమానిక దాడులు చేయడం, ఇదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఈ పరిణామాల దృష్ట్యా భారత్ అప్రమత్తమైంది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి పర్యటనలు ముగించుకుని రాత్రి 9:30 గంటల సమయంలో ప్రధాని ఢిల్లీ చేరుకుంటారు. వచ్చిన వెంటనే రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక శాఖ మంత్రులతో కూడిన సీసీఎస్ బృందంతో సమావేశమవుతారు. ఈ అత్యవసర భేటీలో ప్రధానంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావం గురించి చర్చించనున్నారు. ముఖ్యంగా యూఏఈ, ఇతర గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రత, ఇంధన భద్రత (చమురు ధరలు), సముద్ర వాణిజ్య మార్గాల రక్షణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అవసరమైతే భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు (ఎవాక్యుయేషన్) తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపైనా చర్చ జరగనుంది. అంతర్జాతీయంగా పరిస్థితులు వేగంగా మారుతున్న వేళ.. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు, వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునేందుకు మోదీ సర్కార్ ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు





(మొదటి పేజీ తరువాయి)

, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఏటూరు నాగారం మండలం కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ లో మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలిసి ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, ఏటూరు నాగారం మండలనికి చెందిన 38 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని పేదవాడి కలను సకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. కొండాయి గ్రామంలో పార్టీలకు అతీతంగా 90 మందికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, 16 కోట్ల రూపాయల నిధులతో పటిష్టంగా అత్యంత నాణ్యత ప్రమాణాలతో వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉంటే ఇంటి నిర్మాణానికి తక్షణమే లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. కొండాయి గ్రామం జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్నందున మంజూరు అయిన ఇండ్లను సురక్షిత ప్రాంతంలో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ములుగు ప్రాంతాన్ని గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా సంక్షేమ పథకాలకు అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఈ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఏటూరు నాగారం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ తో కలిసి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎవరైనా బాల్యవివాహాలు చేయడానికి, చేసుకోవడానికి సిద్ధపడిన జైలు శిక్షతో పాటు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,డి పి ఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ ఎస్.సూర్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వణుకు పుట్టిస్తున్న 'ఎస్టీ' అస్త్రం..

(మొదటి పేజీ తరువాయి)

**దాక్కుంటే వదిలేస్తామా?.. అధికారులపై కన్నెర్రజేసిన కమిషన్**

ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన రెవెన్యూ యంత్రాంగం కళ్లు నెత్తికెక్కి ప్రవర్తిస్తున్న తీరును జాతీయ ఎస్టీ కమిషన్ తీవ్రంగా పరిగణించింది. చంటి పిల్లలకు పాలు కూడా దొరకని దీనస్థితిలో బాధితులు విలవిలలాడుతుంటే, కనీస మానవత్వం లేకుండా వ్యవహరించిన అధికారుల తీరుపై హుస్సేన్ నాయక్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రజల పన్నుల మీద జీతాలు తీసుకుంటూ వారికి కష్టం వస్తే ముఖం చాటేస్తారా అని, కమిషన్ వస్తే దాక్కుంటారా అని ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేదల ఉసురు పోసుకుంటున్న ఏ ఒక్క అధికారినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. వెలుగుమట్లలో జరిగిన అక్రమాలు, బాధితులకు జరిగిన అన్యాయంపై వారం రోజుల్లోగా సమగ్రమైన, వాస్తవిక నివేదికను తమ టేబుల్ మీద ఉంచాలని అల్టిమేటం జారీ చేశారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, తప్పుడు నివేదికలు ఇచ్చి బుకాయించాలని చూసినా కఠిన చర్యలు తప్పవని ఖబడ్దార్ అంటూ గట్టిగా హెచ్చరించారు.

**ఢిల్లీకి లాక్కెళ్లి భరతం పడతాం.. వణికిపోతున్న యంత్రాంగం**

ఈ వ్యవహారం ఇక్కడితో ముగిసిపోలేదని, వారం రోజుల్లో కచ్చితమైన సమాధానం రాకపోతే అధికారులను ఢిల్లీకి ఈడ్చుకెళ్తామని హుస్సేన్ నాయక్ చేసిన హెచ్చరికలతో అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అక్కడ బోనులో నిలబెట్టి అధికారుల బండారం బయటపెడతామని స్పష్టం చేయడంతో బి తహసీల్దార్ల నుంచి మొదలుపెట్టి.. కలెక్టరేట్ లోని ఉన్నతాధికారుల వరకు ఇప్పుడు నిద్రలేని రాత్రులు గడపటం ఖాయం అవుతుంది. దశాబ్దాలుగా సాగుతున్న భూదాన భూముల బాగోతంలో ఎవరెవరి పాత్ర ఉందో అన్నీ బయటకు లాగుతామని కమిషన్ తేల్చి చెప్పడంతో, భూదాన బోర్డు, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులకు తీవ్ర భయం పట్టుకుంది. నిన్నటి దాకా రాజాలా వ్యవహరించిన అధికారులు ఇప్పుడు తమ ఉద్యోగాలు ఎక్కడ ఊడుతాయో అని బిక్కుబిక్కుమంటున్నారు.

**ఎస్టీ కమిషన్ కొరడా ఝుళిపిస్తే పరిణామాలు ఇలాగే ఉంటాయి!**

జాతీయ ఎస్టీ కమిషన్ హెచ్చరికలను ఎందుకు లైట్ తీసుకోకూడదు, అసలు కమిషన్ రంగంలోకి దిగితే అధికారుల పరిస్థితి ఎంత దారుణంగా మారుతుందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ఏ ప్రకారం జాతీయ ఎస్టీ కమిషన్‌కు సివిల్ కోర్టుకు ఉండే సర్వాధికారాలు ఉంటాయి. ఈ అధికారాలను ఉపయోగించి ఏ అధికారినైనా, దేశంలోని ఏ మూల నుంచైనా ఢిల్లీకి పిలిపించి విచారించే అత్యున్నత అధికారం, సమన్లు జారీ చేసే సత్తా కమిషన్‌కు ఉంది. హుస్సేన్ నాయక్ విధించిన వారం రోజుల గడువులోగా అధికారుల నివేదిక రాకపోయినా, లేదా వారు ఇచ్చిన వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేకపోయినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. బాధితుల పట్ల పక్షపాతంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించారని రుజువైతే.. తక్షణమే సంబంధిత అధికారులపై 'ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం' కింద నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కమిషన్ నేరుగా పోలీసులను ఆదేశిస్తుంది. అంతేకాకుండా, విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై తక్షణ సస్పెన్షన్ వేటు వేయాలని, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర డీవోపీటీ కి కమిషన్ గట్టిగా సిఫార్సు చేస్తుంది. కమిషన్ చేసిన ఇలాంటి సిఫార్సులను బుట్టదాఖలు చేసే సాహసం ఏ రాష్ట్ర ప్రభుత్వమూ చేయదు. ఒకవేళ కమిషన్ సీరియస్ అయ్యి సదరు అధికారులను ఢిల్లీలో విచారణకు పిలిపిస్తే, ఆ వ్యవహారం వారి సర్వీస్ రికార్డుల్లో తీవ్రమైన మాయని మచ్చగా మిగిలిపోతుంది. దీని వల్ల వారికి భవిష్యత్తులో రావాల్సిన ప్రమోషన్లు ఆగిపోవడమే కాకుండా, పదవీ విరమణ తర్వాత వచ్చే పెన్షన్ ప్రయోజనాలపై కూడా ఊహించని స్థాయిలో ప్రతికూల ప్రభావం పడుతుంది. అవసరమైతే కటకటాల వెనక్కి నెట్టి జైలు పాలు చేసేంత భయంకరమైన పరిణామాలు అధికారులను వెంటాడుతాయి.

**కంటిమీద కునుకులేని ఖమ్మం అధికారులు**

ఎస్టీ కమిషన్ తదుపరి తీసుకోబోయే యాక్షన్ తో ఖమ్మం అధికార యంత్రాంగంలో మునుపెన్నడూ చూడని ప్రక్షాళన జరగడం ఖాయంగా కనిపిస్తోంది. వారం రోజుల గడువులో ఏ క్షణాన ఢిల్లీ నుంచి పిలుపు వస్తుందో, ఏ క్షణాన తమపై సస్పెన్షన్ వేటు పడుతుందోనని అధికారులు తీవ్ర ఆందోళనలో కూరుకుపోవడం తప్పదు. ఇప్పటివరకు ఫైళ్లను తొక్కిపెట్టి, పేదలను అరిగోస పెట్టిన వారంతా ఇప్పుడు తమ ఉద్యోగాలను ఎలా కాపాడుకోవాలో తెలియక న్యాయ నిపుణులను, పైస్థాయి అధికారులను ఆశ్రయించక తప్పదు. ఏది ఏమైనా, వెలుగుమట్ల బాధితుల కన్నీటికి జాతీయ ఎస్టీ కమిషన్ రూపంలో న్యాయం జరిగే సమయం ఆసన్నమైందని, తప్పు చేసిన అధికారుల కుర్చీలు కదలడం ఖాయమని సర్వత్రా విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

మార్చ్ । సోమవారం । 2 । 2026



# ఖమేనీ మృతిపై హైదరాబాద్ ఓల్డ్ సిటీలో నిరసనలు






**మన దునియా,హైదరాబాద్ మార్చి 01**

అయతుల్లా అలీ ఖమేనీ అమెరికాఇజ్రాయెల్ సంయుక్త వైమానిక దాడుల్లో మరణించినట్లు వచ్చిన వార్తలపై హైదరాబాద్ ఓల్డ్ సిటీలో నిరసనలు చెలరేగాయి. పురాని హవేలీ వద్ద తంజీమ్-ఈ-జాఫెరీ సంస్థ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఇజ్రాయెల్ వ్యతిరేక నినాదాలతో వందలాది మంది రోడ్డుపైకి వచ్చారు.ర్యాలీ కారణంగా ఓల్డ్ సిటీలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఇదిలా ఉండగా, ఇరాన్ మీడియా సంస్థలు ఖమేనీ మరణాన్ని అధికారికంగా ధృవీకరించినట్లు వెల్లడించాయి.

# వరంగల్‌లో పునరుద్ధరించిన పోలీస్ అతిథి గృహం ప్రారంభం

**మన దునియా,హనుమకొండ,మార్చి 01**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పునరుద్ధరించిన పోలీస్ అతిథి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్ ఆదివారం ప్రారంభించారు.హనుమకొండలోని పోలీస్ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న డీజీపీకి కమిషనరేట్ అధికారులు ఘన స్వాగతం పలికారు. సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన పునరుద్ధరించిన అతిథి గృహాన్ని ప్రారంభించారు.పోలీస్ శాఖ అధికారుల, అతిథుల వసతి సౌకర్యాలను మెరుగుపరచే ఉద్దేశంతో గెస్ట్ హౌస్‌ను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేసినట్లు డీజీపీ తెలిపారు. భవిష్యత్తులో శాఖ అవసరాలకు ఇది మరింత ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, శుభం నాగ్, అదనపు డీసీపీలు రవి, శ్రీనివాస్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి దిశగా మేడారం,,!!





**మరొక 200 ఏండ్లు గుర్తుండె విదంగా పనులు,,**
**పచ్చని చెట్ల నీడనె భక్తులకు మనోహరం,,,**
**సీతక్క ఆలోచనలు కృషినె ముఖ్యమంత్రి చొరవ,,**
**మాష్టర్ ప్లాన్ ను లొ పనులు శాశ్వతం చేస్తాం,,,**

**మన దునియా మేడారం మార్చి 01**

మేడారాన్ని ప్రపంచంలొ అగ్రగామిగా నిలబెట్టడమె లక్షంగా పనులు ముందుకు పొతున్నాయి ఇందులొ భాగమె గద్దెలనిర్మాణం విస్తరణ,,భక్తులు దేవతలదర్సనలొ ఇబ్బందులు పడకుండా తక్కవ సమయంలొ ఎక్కువమంది దర్సనం చేసుకునే విధంగా ఆర్కియలోజి పనులు రూపొంచినట్లు ఉమ్మడివరంగల్ జిల్లాల ఇంచార్జి రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి అన్నారు మంత్రిసీతక్క,,ఎం పి బలరాంనాయక్ తొ కలిసిములుగుజిల్లాలోని మేడారాన్ని సందర్సించారు రాత్రి ఇక్కడెబసచేసి ఆదివారం దేవతల దర్సనం చేసిమొక్కులు సమర్పించుకున్నారు ఈసందర్భంగా పొంగులేటి మాట్లాడుడుతు పుణ్యక్షేత్రమైన మేడారం దేవతలసన్నిదిలొ ఓ రాత్రినిద్రచేస్తె దేవతలు ఆశీర్వదీస్తారని పూర్వకాలపు పెద్దలు అంటుండెదన్నారు మేడారాన్ని 200 ఏండ్లు ముందుతరాలకు భవిష్యత్తు గుర్తుండె విధంగా అభివృద్ది చేస్తున్నట్లు స్వయన ముఖ్యమంత్రి రేవంత్ రొడ్డినె మంత్రివర్గభేటిలొ నివేదిక ఉంచారన్నారు.దానికి అందరం ఆమొదం తెలిపినట్లు చెప్పారు సీతక్క ఆలొచనల ప్రకారం మంత్రికృషి పట్టుదల ఏకమైతెనె ములుగుజిల్లాలొ అభివృద్దికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు మేడారం సందర్సించె భక్తులకు ఇక్కడి అడవులె మనిహరంగా నిలుస్తాయన్నారు, జంపన్నవాగు ఇకనుంచి భక్తులు నిరంతరం స్నానాలు చేసెవిధంగా నీటినివిడుదల చేస్తారన్నారు టూరిజలొ బాగంగా అభివృద్ధి చేస్తారన్నారు. పనులు శాశ్వతంగా చేసెందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్దంచేయలని ఆదేశించారు జార పరిసరాలు ఎనిమిది సెక్టారులు భక్తులు విడిదుచేసె ప్రాంతాలుగా పరశీలించినట్లు తెలిపారు. ఈ ఏరియలలొ భక్తులకు తాగునీరు ,, పారిశుద్యం లేకుండా పనులు చేయించాలి రోడ్లనిర్మాణం చేపట్టాలి ఇంగ్లిష్ మిడియి రోడ్డు,గద్దెల ముందుబాగం నుంచి చిలకల గుట్టరోడ్డు జంపన్నవాగు నుండి ఊరట్టం కాజువె దాక రోడ్డు సి సి గా మార్చాల్సిందని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ ,,ఎస్పికేకన్,,అదనపుకలెక్టర్ ములుగు డి ఎస్పి రవిందర్ పస్రా సి ఐ దయాకర్ తాడ్వాయి,,మేడారం,,పస్రా ఎస్సైలు పూజారులు దేవాయ అధికారులు ఈ వొ ,కాంగ్రెసుపార్టీ మార్కెట్ చైర్ పర్సన్ గ్రంథాలయ చైర్ మేన్ ,మేడారం ట్రస్టుచైర్ పర్సన్ సుకన్య- సునీల్ జిల్లా అద్యక్షులు పైడాకుల అశోక్ సర్పంచు ఫీరీలభారతి- వెంకన్న కాంగ్రేసునాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ కోణం చాటిన వరంగల్ జిల్లా కలెక్టర్..

**ప్రజల సమస్యలపై అప్రమత్తంగా కలెక్టర్.**
**బాధిత మహిళకు కలెక్టర్ అండ.**
**పరిపాలనలో తనదైన ముద్ర వేస్తున్న కలెక్టర్**
**మంత్రి కార్యక్రమంలో మహిళ ఆవేదన..**
**క్షణాల్లో స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్**

**మన దునియా,వరంగల్, మార్చి 01**

వరంగల్ జిల్లాలో తనదైన మార్క్ పరిపాలనతో ముందుకు సాగుతున్న జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మరోసారి మానవీయ కోణాన్ని చాటుకున్నారు.నగరంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా, ఒక మహిళ వరంగల్ జిల్లా కలెక్టర్‌ను కలిసి ఎంజీఎం ఆసుపత్రిలో ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు.మహిళ సమస్యను విన్న వెంటనే స్పందించిన వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి, ఎంజీఎం ఆసుపత్రి ఆర్ఎంఓకు ఫోన్ చేసి పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు.అంతేకాకుండా, బాధిత మహిళను కలెక్టర్ వాహనంలో పంపించి, తన సీసీని సైతం తోడుగా పంపించి సమస్యకు తక్షణ పరిష్కారం చూపించారు. ఈ సంఘటనపై స్థానికులు కలెక్టర్ స్పందనను ప్రశంసిస్తూ, ప్రజల సమస్యలపై ఆమె చూపుతున్న శ్రద్ధకు అభినందనలు తెలిపారు.

# విద్య కమిషన్ సిఫారసులు సవరించాలి....



**మన దునియా ( ప్రతినిధి శరత్) జన్నారం,మార్చి:01,**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక విద్య కమిషన్ సిఫారసులను సవరించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు జాదవ్ వెంకట్రావు విద్యా కమిషన్ను డిమాండ్ చేశారు విద్యా కమిషన్ సిఫారసులు ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ముఖ్యంగా జీతా బత్యాల గురించి ప్రస్తావించడం చాలా దారుణమైన విషయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ఎందుకంటే 20 సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగి తన యొక్క చివరాకరి నేల జీతం లక్ష యాభై వేలు ఉండటంలో తప్పేంటి అని ఆయన కమిషన్ ను ప్రశ్నించారు ప్రభుత్వం కమిషన్ ఉపాధ్యాయ ఉద్యోగుల వేతనాలనే చూస్తుంది కానీ వారు అంకితభావంతో ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం యొక్క అభివృద్ధిలో భాగమనే విషయాన్ని మర్చిపోతున్నారని గుర్తు చేశారు ముఖ్యంగా విద్యాశాఖలోని ఉపాధ్యాయులు ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా వేతన జీవులుగానే రిటైర్డ్ అయ్యే వరకు ఉంటున్నారని రిటైర్డ్ అయిన తర్వాత కుటుంబ బాధ్యతలు వారి యొక్క 30 సంవత్సరాల ఆస్తి చూసుకుంటే ఎంతుంటుందో ఒకసారి ఆలోచించాలని ఈ విధంగా ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా సిఫార్సులు చేయడం సరికాదని వేరే డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఇప్పుడిప్పుడే ఉద్యోగస్తుల యొక్క వేతనాలు పెరుగుతున్నాయి గత 25 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉద్యోగంలో చేరినప్పుడు వారి యొక్క వేతనాలు ఏ విధంగా ఉండే పెరిగిన ధరల కానుగుణంగా ఒక ఉద్యోగి రిటైర్డ్ అయ్యే నాటికి వారి కుటుంబ పోషణ వారి యొక్క పిల్లల చదువులకయ్యే ఖర్చు ఈ రోజులలో లక్షలలో ఉంటుంది ఏదేమైనా విద్యాభివృద్ధికి పాఠశాలల అభివృద్ధికి మౌ ళిక వశతుల కల్పనకు ప్రతి పాఠశాలలో కంప్యూటర్లు విద్యార్థులకు పూర్తిస్థాయి మౌలిక వసతులు పూర్తి స్థాయి కార్పొరేట్ స్థాయిలో అన్ని హంగులు కల్పించేలా పాఠశాల అభివృద్ధి గురించి సిఫార్సులు చేయాలి కానీ ఉపాధ్యాయుల వ్యక్తిగతగా వారిని కించపరిచే విధంగా అవమానపరిచే విధంగా ఉండరాదని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్, రాష్ట్ర నాయకులు బాదావత్ ప్రకాష్ నాయక్ రాములు నాయక్ పేర్కొన్నారు అదేవిధంగా వెంటనే ఉపాధ్యాయుల బకాయిలను చెల్లించాలని పిఆర్సిని విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

# ఉపాధ్యాయుల హాజరు నిబంధనలు కఠినతరం

**బడికి ఉదయం 9 గంటలు దాటివస్తే గైర్హాజరైనట్లే**

**మన దునియా,అమరావతి: మార్చి 01**

అమరావతి:ఉపాధ్యాయుల హాజరు నిబంధనలను పాఠశాల విద్యా శాఖ కఠినతరం చేసింది. టీచర్లు బడులకు ఉదయం 9 గంటల తరువాత వస్తే ఆలస్యంగా (లేట్ ఇన్) పరిగణిస్తామని పేర్కొంది. 10 నిమిషాల వెసులుబాటు సమయం (గ్రేస్ పీరియడ్) ఉన్నప్పటికీ.. అది నెలలో ఒకట్రెండు రోజులు మాత్రమేనని స్పష్టం చేసింది. ఉదయం సెలవు పెట్టి మధ్యాహ్నం పాఠశాలకు వచ్చేవారు ఒంటి గంట లోపు రావాలని, ఆ తర్వాత హాజరు నమోదు చేస్తే లేట్‌ఇన్‌గా తీసుకుంటామంది. ఉదయం పాఠశాలకు హాజరై, మధ్యాహ్నం సెలవు పెట్టినవారు 12.30 గంటల కంటే ముందుగా ఔట్‌టైం నమోదు చేస్తే వేగంగా వెళ్లిపోయినట్లు అని తెలిపింది. ప్రాథమిక పాఠశాలల్లో సాయంత్రం 3.30 గంటల కంటే ఒక నిమిషం ముందు, ఉప ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సాయంత్రం 4 గంటల కంటే ఒక్క నిమిషం ముందు ఔట్ టైం నమోదు చేసినా అది ఏర్లీ ఔట్‌గా పరిగణిస్తామని వెల్లడించింది. ఎవరైనా ఉదయం ఇన్‌టైం నమోదు చేసి, ఔట్ టైం నమోదు చేయకపోతే.. ఉదయం హాజరు నమోదు చేసిన వెంటనే పాఠశాల ప్రాంగణాన్ని విడిచి వెళ్లిపోయినట్లుగా పరిగణిస్తామని తెలిపింది.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి పై, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ఆగ్రహం..

**మన దునియా జనగాం:మార్చి 01**



మాదిగ సామాజిక వర్గానికి చెందిన గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అలేఖ్య ని అగ్రకుల నాయకులు "నువ్వు మాదిగ కులానికి చెందినవే" అంటూ అవమానకరంగా దూషిస్తూ గ్రామంలో ప్రచారం చేస్తున్న ఘటనపై ఫిర్యాదు చేసినప్పటికీ, పోలీసుల నుండి ఎటువంటి స్పందన లేదంటూ వచ్చిన పిర్యాదుపై హుస్సేన్ నాయక్ మండిపాటు.దళిత ప్రజాప్రతినిధిని కులం పేరుతో అవమానించడం అత్యంత తీవ్రమైన నేరమని, ఫిర్యాదు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం పోలీసుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని సిఐ పై అసహనం వ్యక్తం చేసిన హుస్సేన్ నాయక్..వెంటనే కేసు నమోదు చేసి రెండు గంటల్లో ధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బాధితురాలికి న్యాయం జరిగే వరకు కమిషన్ పర్యవేక్షణ కొనసాగుతుందని సిఐ ని హెచ్చరించిన హుస్సేన్ నాయక్...

## రామగుండం పోలీస్ కమిషనరేట్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్లు, డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మన దునియా,పెద్దపల్లి జిల్లా రామగుండం:మార్చి 01**


సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా గారు తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారనే పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.మద్యం మత్తులో వీధులు, రోడ్లపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని,ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-03-2026 నుండి 01-04-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డీజే, డ్రోన్లపై నిషేధాజ్ఞల పొడిగింపు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.చిన్నపిల్లలు,వృద్ధులు, రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా మరియు శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధం విధించినట్లు తెలిపారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నట్లు గమనించామని తెలిపారు.అయితే కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.మైక్ సెట్ వినియోగానికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు కూడా 01-03-2026 నుండి 01-04-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్ 2016లోని సెక్షన్ 7(1), సెక్షన్ 22(1)(ఎ) నుండి (ఎఫ్), సెక్షన్ 22(2)(ఎ) మరియు (బి), సెక్షన్ 22(3),సిటీ పోలీస్ యాక్ట్ 1348 నం. ×ళ ఫసలీ,సెక్షన్ 30, పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం 01-03-2026 ఉదయం 6:00 గంటల నుండి 01-04-2026 ఉదయం 6:00 గంటల వరకు అమల్లో ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కాలంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు,సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.బంద్‌ల పేరిట సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించేందుకు ఒత్తిడి చేయడం లేదా బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ గారు కోరారు.



# సమాచార లోపంతోనే శారదా పీఠం భూములపై గందరగోళం

- పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకునేందుకు మాకెలాంటి భేషజాలు లేవు
- మతాన్ని అడ్డు పెట్టుకొని మాపై ప్రతిపక్షాల దుష్ప్రచారం
- పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా ప్రభుత్వం: మంత్రి శ్రీధర్ బాబు

**మన దునియా,కోకాపేట్:మార్చి 01**



కోకాపేట్‌లోని శ్రీ శారదా పీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ఆదివారం కోకాపేట్ లోని శ్రీ శారదా పీఠాన్ని సందర్శించి... అక్కడి రాజ శ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామీజీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తోందని అన్నారు. మా ప్రభుత్వానికి భేషజాలు లేవని, తప్పులు దొర్లితే ఎప్పటికప్పుడు సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అసలు విషయం తెలిసిన వెంటనే శారదా పీఠం భూముల విషయంలో జరిగిన పొరపాటును వెంటనే సరిదిద్దుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మతాన్ని అడ్డు పెట్టుకొని కొందరు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తమ రాజకీయ ఉనికి కోసం ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మాది బుల్డోజర్ సంస్కృతి కాదని, కబ్జాకోరుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడటం చూసి ఓర్వలేకే కొందరూ మాపై కావాలనే బురద చల్లుతున్నారని విమర్శించారు. బాపు ఘాట్ అభివృద్ధి విషయంలో ప్రజాభీష్టం మేరకే ముందుకెళ్తామని, తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని స్థానికులకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

# దుబాయ్‌లో చిక్కుక్కున్న తెలుగు ప్రముఖులు..

**మన దునియా,ఇంటర్నేషనల్ డిస్క్ దుబాయ్:మార్చి 01**




ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య నెలకొన్న తీవ్ర యుద్ధ ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా సామాన్యులను మాత్రమే కాక, అంతర్జాతీయ క్రీడాకారులు, సినీ ప్రముఖులను కూడా ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, నటుడు మంచు విష్ణు పలువురు తెలుగు ప్రముఖులు దుబాయ్ విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. సామాజిక మాధ్యమం ట్విట్టర్ (ఎక్స్) ద్వారా పీవీ సింధు, మంచు విష్ణు తమ అనుభవాలను వెల్లడించారు. ప్రాణాపాయ పరిస్థితి నుంచి సురక్షితంగా బయటపడ్డామని పీవీ సింధు.. ట్వీట్ ద్వారా తెలియజేసింది.

**ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్‌కు వెళ్తుండగా అంతరాయం..**

పీవీ సింధు మార్చి3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు బర్మింగ్‌హామ్ వెళు న్నారు. దుబాయ్ మీదుగా ప్రయాణించాల్సి ఉండటంతో ఆమె అక్కడ ఆగారు. గగనతలం మూసివేత, భద్రతా కారణాల దృష్ట్యా దుబాయ్ విమానాశ్రయం తన కార్యకలాపాలను నిలిపివేసింది. దీంతో సింధు తన టీమ్ కోచ్ కోచ్ ఇర్వాన్సియా ఆది ప్రతామాతో కలిసి అక్కడే చిక్కుకుపోయారు.

**కళ్లెదుటే భారీ పేలుడు.. భయంకరమైన క్షణాలు..**

సింధు సోషల్ మీడియా వేదికగా పంచుకున్న వివరాల ప్రకారం.. విమానాశ్రయంలో ఉన్న సమయంలో ఆమెకు అత్యంత సమీపంలో ఒక భారీ పేలుడు సంభవించింది. పేలుడు జరిగిన ప్రదేశానికి సింధు కోచ్ (కోచ్ ఇర్వాన్సియా ఆది ప్రతామా) చాలా దగ్గరగా ఉన్నారని వివరించారు. పొగ, శిధిలాల మధ్య నుంచి ఆయన ప్రాణాలతో బయటపడాల్సి వచ్చిందని తెలిపారు.

**క్షిపణుల శబ్దాలు..**

ఆకాశంలో క్షిపణులను అడ్డుకుంటున్న శబ్దాలు వినపడుతున్నాయని, పరిస్థితి నిమిష నిమిషానికీ భయంకరంగా మారుతోందని సింధు ఆందోళన వ్యక్తం చేశారు. దుబాయ్ అధికారులు, భారత ప్రభుత్వం సకాలంలో స్పందించి సింధు బృందాన్ని సురక్షిత ప్రదేశానికి తరలించారు. ఈ ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సిబ్బందికి, అలాగే నిరంతరం పర్యవేక్షిస్తున్న దుబాయ్‌లోని భారత హైకమిషన్‌కు సింధు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ప్రస్తుత పరిస్థితి..**

ప్రస్తుతం తాము విశ్రాంతి తీసుకుంటున్నామని, యుద్ధ మేఘాలు తొలగి పరిస్థితులు చక్కబడాలని కోరుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. సింధు మాత్రమే కాకుండా వేలాది మంది ప్రయాణికులు, వారి కుటుంబాలు ఎయిర్‌పోర్టులోనే చిక్కుకుపోయారు.

**భారీ శబ్దాలు భయాందోళనకు గురిచేశాయి: మంచు విష్ణు**

ప్రముఖ నటుడు మంచు విష్ణు తన కుటుంబ సభ్యులతో కలిసి దుబాయ్‌లో ఉన్న సమయంలో ఆకాశంలో క్షిపణులు దూసుకెళ్లడం, వాటిని గాలిలోనే అడ్డుకుంటున్న భారీ శబ్దాలు వారిని భయాందోళనకు గురిచేశాయి. ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్విట్టర్(ఎక్స్) వేదికగా ఆయన ట్వీట్ పెట్టారు. దుబాయ్ గగనతలంలో క్షిపణులు కనిపిస్తున్న వీడియోను షేర్ చేస్తూ విష్ణు తన అనుభవాలను గురించి తెలిపారు..

# హైదరాబాద్: జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఫరిధిలో కుటుంబకలహాలతో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది.

**మన దునియా,హైదరాబాద్: మార్చి 01**

పోలీసులు తెలిపిన మేరకు.. షిరిడి హిల్స్‌లో ఉండే దివ్యా రెడ్డి (33) కొంత కాలంగా భర్తకు దూరంగా ఉంటోంది.అదేప్రాంతానికి చెందిన నర్సింహా అనేవ్యక్తి గత కొన్ని రోజులుగా ప్రేమిస్తున్నానని చెప్పి ఆమెను గుడిలో పెళ్లి చేసుకున్నాడు.ఇటీవలే వీరి మధ్య గొడవలు సాగుతున్నాయి.గొడవ ఎక్కువ అవ్వడంతో దివ్యా రెడ్డి ఇంట్లోనే నిద్రమాత్రలు మింగి ఆపస్మారక స్థితికి చేరుకుంది.గమనించిన స్థానికులు ఓప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికే చనిపోయిందని తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

మార్చ్ । సోమవారం । 2 । 2026

జనరల్ న్యూస్



# ఏడాదిగా ఈ ప్రపంచానికి ఏమయింది!?

**మన దునియా,ఇంటర్నేషనల్ డెస్క్:మార్చి 01**

మధ్యప్రాచ్యంలో యుద్ధం మొదలైంది. రష్యా, ఉక్రెయిన్ మధ్య కొనసాగుతోంది. ఇంకా ఎన్నో దేశాలు.. కదిలిస్తే బాంబులేసుకునేలా ఉన్నాయి. దీనికి కారణం ఎవరు.. ప్రత్యక్షంగా.. పరోక్షంగా ఒక్కరే. ఆయనే అమెరికా అధ్యక్షుడు. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అంతర్జాతీయ సంబంధాల్లో ఒక రకమైన అస్థిరత చోటుచేసుకుంది. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు మిత్రదేశాలను విస్మరించడమే కాకుండా, శత్రువులతో నేరుగా ఘర్షణకు దారితీస్తున్నాయి. గతంలో ఉన్న దౌత్యపరమైన బంధాలను తుంచివేస్తూ, దూకుడుగా వ్యవహరించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అశాంతి నెలకొంటోంది.

**రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని క్లిష్టతరం చేసిన ట్రంప్**

ముఖ్యంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఆయన అనుసరిస్తున్న అస్పష్టమైన వైఖరి, ఆ వివాదాన్ని పరిష్కరించే బదులు మరింత క్లిష్టతరం చేస్తోంది. ప్రస్తుతం ఇరాన్‌పై జరుగుతున్న దాడులు , అక్కడ నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసేలా ఉన్నాయి. గతంలో కుదిరిన అణు ఒప్పందాలను పక్కనపెట్టడం, ఇరాన్‌పై కఠినమైన ఆంక్షలు విధించడం వంటి చర్యలు ఆ ప్రాంతాన్ని అగ్నిగుండంగా మార్చాయి. యుద్ధం అంటే కేవలం ఆయుధాల ప్రయోగం మాత్రమే కాదు.. అది సామాన్యుల జీవితాలను, ఇంధన ధరలను, అంతర్జాతీయ వాణిజ్యాన్ని దారుణంగా దెబ్బతీస్తుంది. ఇదే అసలైన యుద్ధం.

**బలప్రయోగమే ఫైనల్ అనుకుంటున్న ట్రంప్**

ట్రంప్ అనుసరిస్తున్న ఈ బలవంతపు దౌత్యం వల్ల ఇరాన్ వంటి దేశాలు తాడేపేడో అన్నట్లుగా అన్ని దేశాలపై మిస్సైల్స్ ప్రయోగిస్తోంది. యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరన్నది చారిత్రక సత్యం. మీరు అన్నట్లుగా, గెలిచిన వాడు కూడా తన ఆర్థిక వ్యవస్థను, మానవ వనరులను కోల్పోతాడు. అమెరికా ఇప్పటికే భారీ అప్పుల్లో ఉంది. ఇటువంటి సమయంలో కొత్త యుద్ధాలకు తెరలేపడం వల్ల అమెరికా డాలర్ విలువ పడిపోవడమే



కాకుండా, ఆ దేశ అంతర్గత భద్రత కూడా ప్రమాదంలో పడుతుంది. ఇరాన్‌తో యుద్ధం గనుక ముదిరితే, అది కేవలం మధ్యప్రాచ్యానికే పరిమితం కాకుండా మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీసే అవకాశం ఉందని విదేశీ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**అమెరికా నష్టపోతుంది.. ప్రపంచం కూడా !**

ట్రంప్ విధానాల వల్ల ఐరోపా దేశాలు కూడా అమెరికాపై నమ్మకాన్ని కోల్పోతున్నాయి. ప్రపంచానికి పెద్దన్నలా ఉండాల్సిన అమెరికా, ఇప్పుడు కేవలం తన స్వార్థం చూసుకునే దేశంగా మారిపోయింది. బెదిరింపులు, కిడ్నాప్‌లు, ఏకపక్ష దాడులు అనేవి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, మరో ఏడాది తిరిగేసరికి ప్రపంచ పటంలో అమెరికా ప్రాబల్యం తగ్గిపోవడమే కాకుండా, ప్రపంచం మొత్తం కోలుకోలేని ఆర్థిక మాంద్యంలోకి వెళ్లే ప్రమాదం ఉంది.యుద్ధం వల్ల కలిగే నష్టం భర్తీ చేయలేనిది. ట్రంప్ తన వ్యూహాలను మార్చుకోకపోతే, అది కేవలం ఇతర దేశాలకే కాదు, స్వయంగా అమెరికా పతనానికి కూడా పునాది కావచ్చు.

# ఇరాన్ వార్ ఎఫెక్ట్...

**బంగారం, వెండి ధరల్లో భారీ పెరుగుదల తప్పదా..?**

**మన దునియా,హైదరాబాద్: మార్చి 01**

పశ్చిమాసియాలో ముదురుతున్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేయడం, దానికి ఇరాన్ ప్రతిదాడులు చేయడం పరిస్థితులను ఆందోళనకరంగా మార్చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. పశ్చిమాసియాలో ముదురుతున్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేయడం, దానికి ఇరాన్ ప్రతిదాడులు చేయడం పరిస్థితులను ఆందోళనకరంగా మార్చేస్తున్నాయి. ఈ యుద్ధ ప్రభావం నేరుగా కమోడిటీ మార్కెట్‌పై పడనుంది. కొద్ది రోజులుగా స్థిరంగా కొనసాగుతున్న బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు ఇప్పటికే యుద్ధ ప్రభావం కారణంగా బంగారం, వెండి ధరల్లో భారీ పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,68,710కి చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే పది గ్రాములకు ఏకంగా రూ.7,140 మేర పెరిగింది. అలాగే 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,54,360కి చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే పది గ్రాములకు ఏకంగా రూ.6,530 మేర పెరిగింది. మరోవైపు వెండి ధర కిలోకు పది వేల రూపాయల మేర పెరిగి ప్రస్తుతం రూ.2.95 లక్షలుగా ఉంది.

**మార్కెట్ నిపుణుల అంచనా ప్రకారం..**




మార్చి తొలి వారానికి బంగారం ప్రస్తుత ధరతో పోల్చుకుంటే 15 శాతం మేర పెరిగే అవకాశాలు కనబడుతున్నాయి. అంటే దాదాపు రూ.23 వేల నుంచి 25 వేల వరకు పెరగొచ్చు. సోమవారం మార్కెట్ ప్రారంభం కాగానే బంగారం ధరలో 10 శాతం పెరుగుదల ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. కొద్ది రోజుల్లోనే పది గ్రాముల బంగారం ధర తిరిగి రూ.2 లక్షలకు చేరువ అవుతుందని భావిస్తున్నారు. బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా పెరగనున్నాయి. నిపుణుల అంచనా ప్రకారం.. కిలో వెండి స్వల్ప కాలంలో ప్రస్తుత ధరతో పోల్చుకుంటే రూ.30 నుంచి 50 వేల వరకు పెరగొచ్చు. యుద్ధం ఎంతకాలం కొనసాగితే, ధరల పెరుగుదల అంత తీవ్రంగా ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. వెండి తిరిగి తన చారిత్రాత్మక గరిష్ఠ స్థాయిలను దాటి రూ.4.2 లక్షలకు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం: సీనియర్ల ర్యాగింగ్ ఆరోపణలు

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా,మార్చి 01:**

గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం ఉదయం షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. 8వ తరగతి విద్యార్థిని సీనియర్ల ర్యాగింగ్ కారణంగా మనస్తాపానికి గురై, 16 ఐరన్ మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.బొల్లెపల్లి గ్రామానికి చెందిన ఈ విద్యార్థిని పాఠశాల సిబ్బంది త్వరగా గమనించి, సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆమెకు చికిత్స కొనసాగుతోంది.ర్యాగింగ్ ఆరోపణలపై పాఠశాల యాజమాన్యం అంతర్గత విచారణ చేపట్టింది. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, స్థానికులు విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వేయాలని కోరుతున్నారు.ఈ సంఘటన విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణ, కౌన్సెలింగ్ వ్యవస్థల అవసరాన్ని మరోసారి హైలైట్ చేసింది.



## ‘హోర్ముజ్‘ జలసంధి ఇరాన్ చేతికి చిక్కితే గడ్డుకాలమే!

**ప్రపంచ చమురు సరఫరాకు ప్రధాన కూడలి**
**రోజుకు 2 కోట్ల బ్యారెల్ల చమురు రవాణా**
**అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో ముప్పు**
**భారత్ సహా ఆసియా దేశాలపై భారీ ప్రభావం**



**మన దునియా,గల్ఫ్ డెస్క్:మార్చి 01**

గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ ‘స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్‘ (హోర్ముజ్ జలసంధి) పేరు మారుమోగుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతిచర్యగా ఇరాన్ ఈ జలసంధిని మూసివేస్తే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది. ఇరాన్, ఒమన్ దేశాల మధ్య ఉండే ఈ సముద్ర మార్గం ప్రపంచ చమురు వ్యాపారానికి గుండెకాయ వంటిది.ప్రపంచవ్యాప్తంగా వినియోగించే చమురులో ఐదో వంతు (సుమారు 20 శాతం) ఈ సన్నని జలసంధి గుండానే వెళ్తుంది. 2024 గణాంకాల ప్రకారం ప్రతిరోజూ సుమారు 2 కోట్ల బ్యారెల్ల ముడి చమురు ఇక్కడి నుంచే రవాణా అవుతోంది. కేవలం చమురు మాత్రమే కాదు, ప్రపంచ దేశాలకు వెళ్లే సహజ వాయువు (ఎల్‌ఎన్‌జీ)లో 20 శాతం ఇక్కడి నుంచే వెళ్తుంది. దీనిని మూసివేస్తే సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ, అవి చాలా పరిమితం.సుమారు 50 కిలోమీటర్ల వెడల్పు ఉండే ఈ జలసంధిలో ఇరాన్ నియంత్రణలో ఉన్న హోర్ముజ్, క్వెష్మ్, లారక్ దీవులు వ్యూహాత్మకంగా చాలా కీలకం. ఇరాన్ తన సైనిక విన్యాసాల ద్వారా ఈ మార్గాన్ని అదుపులోకి తీసుకోవాలని చూస్తుంటుంది. గతంలో 1980ల్లో జరిగిన ‘ట్యాంకర్ వార్‘ సమయంలో ఇక్కడ 500కు పైగా నౌకలు ధ్వంసమయ్యాయి. 2018లో అమెరికా అణు ఒప్పందం నుంచి వైదొలిగినప్పటి నుంచి ఇక్కడ నౌకల హైజాకింగ్, దాడులు నిత్యకృత్యమయ్యాయి.హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లే చమురులో 80 శాతం చైనా, భారత్, జపాన్ వంటి ఆసియా దేశాలకే చేరుతుంది. ముఖ్యంగా ఇరాన్ నుంచి చమురు కొనే అతిపెద్ద దేశం చైనా. ఒకవేళ యుద్ధం ముదిరి ఈ మార్గం మూతపడితే, చమురు ధరలు ఆకాశాన్ని తాకడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తే అవకాశం ఉంది

## నాగ్ పూర్ లో భారీ పేలుడు....15మంది మృతి

**మన దునియా,నాగ్ పూర్:మార్చి 01**



ఇంటర్నెట్ డెస్క్: మహారాష్ట్రలోని నాగ్ పూర్లో భారీ పేలుడు సంభవించింది. కటోల్లోని పేలుడు పదార్థాల తయారీ పరిశ్రమ ఎస్బీఎల్ ఎనర్జీ లిమిటెడ్లో తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో 15 మంది మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీయడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.ప్రమాదం జరిగిన పరిశ్రమలో డిటోనేటర్లు, కాస్ట్ బూస్టర్లు, భూకంప పేలుడు పదార్థాలు తయారు చేస్తారని స్థానికులు వెల్లడించారు. ఉదయం ఇందులోని ఒక యూనిట్లో అకస్మాత్తుగా పేలుడు సంభవించిందని.. ఆ సమయంలో, 30 మందికి పైగా ఉద్యోగులు వివిధ యూనిట్లలో పనిచేస్తున్నారని తెలిపారు....

## ఘోర రోడ్డు ప్రమాదం....

**ఇద్దరు యువకులు మృతి**

**మన దునియా,హనుమకొండ జిల్లా:శనిగరం:మార్చి 01**



హనుమకొండ జిల్లా:కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. గ్రామానికి చెందిన నవీన్ కుమార్, నాగరాజు అనే యువకులు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా లక్ష్మీపూర్ గ్రామం సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటనతో శనిగరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబాలకు గ్రామస్తులు సంతాపం తెలిపారు.

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం


## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణులు.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్ఫరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %c% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.



## నమ్మకం లేకపోతే ఏ బంధం నిలవదు..!

వివాహ జీవితం సుఖంగా సాగాలంటే ప్రేమ, గౌరవం, నమ్మకం, క్షమ, సానుభూతి వంటి విలువలతో నిండిన అనుబంధం కావాలి. ఇందుకు సద్గురు ఇచ్చిన మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ విలువలు జీవిత భాగస్వాముల మధ్య బంధాన్ని బలపరచడమే కాకుండా.. జీవితాన్ని సంతోషంగా జీవించడానికి ఉపయోగపడతాయి. వివాహం అనేది కేవలం ఒక సంప్రదాయ సంబంధం కాదు. సద్గురు ఏం చెబుతున్నారో తెలుసా..? వివాహం అనేది మన జీవితంలో మనకు తోడుగా ఉండే వ్యక్తిని ఎంచుకోవడమే. శారీరక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక, సామాజిక అవసరాలను పూరించగల వ్యక్తి జీవిత భాగస్వామిగా ఉండాలి. ఈ బంధం నిశ్చలంగా నిలవాలంటే దానికి శ్రద్ధ అవసరం. ఏ బంధమైనా రోజురోజుకూ మారుతూ ఉంటుంది. మనం నిర్లక్ష్యం చేస్తే దూరమవుతుంది. కాబట్టి మన జీవిత భాగస్వామితో అనుబంధాన్ని ప్రేమగా, శ్రద్ధగా చూసుకోవాలి. ఒక మంచి వివాహ బంధానికి ముఖ్యమైన అంశం సంభాషణ. మనసులో ఉన్న విషయాలను బహిరంగంగా చెప్పుకోవడం ద్వారా భావోద్వేగాలు సమతుల్యతతో ఉంటాయి. ఇది ఇద్దరినీ దగ్గర చేస్తుంది. అలాగే ఒకరినొకరు గౌరవించడం కూడా ఎంతో అవసరం. వివాహం వల్ల మన వ్యక్తిత్వాన్ని కోల్పోవాల్సిన పని లేదు. ప్రతి వ్యక్తికీ తన సొంత అభిప్రాయాలు ఉంటాయి. అవి భిన్నంగా ఉన్నా.. గౌరవించాలి. ఆ గౌరవం బంధాన్ని నిలబెట్టే శక్తిగా ఉంటుంది.ఇక నమ్మకం గురించి చెప్పాలంటే.. అది లేకుండా ఎలాంటి సంబంధం నిలవదు. భర్తా భార్యల మధ్య పరస్పర నమ్మకం పెరిగేలా మాట్లాడుకోవాలి. ఒకరి నమ్మకాన్ని మరొకరు దెబ్బతీయకుండా జాగ్రత్త పడాలి. నమ్మకమే బంధాన్ని బలంగా ఉంచుతుంది. వివాహం అనగా ఒకరి ప్రపంచంలో మరొకరిని కలిపేసుకోవడం కాదు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఎదిగే అవకాశం ఉండాలి. కొన్ని విషయాల్లో స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా బంధం మరింత ఆరోగ్యంగా మారుతుంది. మానవ సంబంధాల్లో మనుషుల మధ్య అంచనాలు, అబద్ధాలు, అపార్థాలు సాధారణం. అప్పుడు క్షమించగలగడం ఎంతో అవసరం. చిన్నచిన్న సమస్యల్ని పట్టుకొని బంధాన్ని బలహీనంగా మార్చుకోవద్దు. వ్యక్తిగత లక్షణాలను అంగీకరించగలగడం ద్వారా మన హృదయంలో దయ, ప్రేమ పెరుగుతుంది. మన భాగస్వామిలో ఉన్న




అసంపూర్ణతలను అంగీకరించగలగడం ద్వారా జీవితం మరింత సులభంగా సాగుతుంది. జీవిత భాగస్వామి చేసిన పనుల్ని బాధ్యతగా కాకుండా ప్రేమతో చూసుకోవాలి. మనకు చేయబడ్డ సహాయానికి కృతజ్ఞత చూపడం ద్వారా బంధం బలపడుతుంది. భార్యా భర్తలు ఒకే ఇంట్లో ఉన్నా.. కొన్ని ప్రత్యేకమైన సందర్భాలు కలిసి గడపడం అవసరం. కలిసి విహారయాత్రలు, భోజనాలు, లేదా మంచి సమయాన్ని గడపడం ద్వారా ప్రేమ మరింత పెరుగుతుంది. ఈ ప్రయాణంలో నవ్వు ఎంతో కీలకమైనది. ఒకరితో ఒకరు నవ్వుతూ మాట్లాడుకోవడం వల్ల మధ్యలో ఉండే ఒత్తిడులు పోతాయి. ఈ విధంగా సాన్నిహిత్యం పెరుగుతుంది. సద్గురు చెప్పిన ఈ సూచనలు వివాహ బంధాన్ని ప్రేమతో, శాంతితో నింపడానికి చాలా ఉపయోగపడతాయి. ఈ బంధం సాధారణంగా ఉండకూడదంటే, ఇద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకునే మనసుతో, పరస్పర గౌరవంతో, క్షమించగల స్వభావంతో జీవించాలి. ఇలాంటి విలువలు ఉన్నప్పుడు మాత్రమే ఈ అనుబంధం బలంగా మారుతుంది.

## అరటి ఆకులో భోజనం దీని వెనుక అసలు కారణం ఇదే

మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు ప్రతి పండగ, వేడుకలో అరటి ఆకుల్లో భోజనం చేయడం కనిపిస్తుంది. పురాతన కాలం నుంచి అరటి ఆకులను వివిధ ఆచారాలు, వేడుకలు, రోజువారీ ఆహారంలో మనోళ్లు ఉపయోగిస్తున్నారు. మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. ఆకులు కడగడం నుంచి చివరికి తినడం, ఆకులు మడతపెట్టడం వరకు కొన్ని ఆచారాలు ఉన్నాయి. తినడానికి ముందు అరటి ఆకుపై నీళ్లు చల్లడం శతాబ్దాల నాటి ఆచారం. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. అరటి ఆకులు సహజంగా కీటకాలు, సూక్ష్మజీవులను కలిగి ఉంటాయి. నీటితో చల్లడం, శుభ్రపరచడం వల్ల ఆకులపై ఉన్న కీటకాలు, సూక్ష్మజీవులు చనిపోతాయి. ఆకులపై దుమ్ము, ధూళిని తొలగించి శుభ్రంగా ఉంచడానికి కూడా ఇలా చేస్తారు. అంతేకాకుండా నీటిని చల్లడం వల్ల ఆకులు గట్టిపడతాయి. ఇలా చేయడం వల్ల తినేటప్పుడు ఆకులు చిరిగిపోవడం వంటి సమస్యలు ఉండవు. అంతేకాకుండా అరటి ఆకుపై నీరు చల్లడం చాలా పవిత్రమైన కార్యమని కూడా నమ్ముతారు. అరటి ఆకులో తిన్న తర్వాత దానిని లోపలికి మడతపెడతారు. అలా చేయడం ఆహారాన్ని తయారు చేసి వడ్డించిన వారికి గౌరవం చూపించే మార్గంగా పరిగణిస్తారు. కొన్నిసార్లు ఆహార అవశేషాలు ఆకు లోపలి భాగంలో ఉంటాయి. అందువల్ల ఆకును బయటి నుండి లోపలికి మడవటం వల్ల అవి జారి పోకుండా ఉంటాయి. అలాగే ఆకును లోపలికి మడతపెట్టడం వల్ల సూర్యరశ్మి దానిలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. దీనివల్ల అందులోని ఆహారం చెడిపోకుండా ఉంటుంది.



## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం


# క్లాస్ హాఫ్ సెంచరీతో చెలరేగిన శాంసన్..
# రికార్డు ఛేదనతో సెమీస్‌కు దూసుకెళ్లిన భారత్..!





చావోరేవో పోరులో భారత జట్టు పంజా విసిరింది. జింబాబ్వేపై విజయంతో సెమీస్ రేసులో నిలిచిన టీమిండియా.. ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. భారీ స్కోర్ల మ్యాచ్‌లో సంజూ శాంసన్(97 నాటౌట్) అర్ధ శతకంతో విరుచుకుపడగా విండీస్ ఆశలు ఆడియాశలయ్యాయి. ఆఖర్లో పాండ్యా(17) ఔటౌనా.. శివం దూబే(8 నాటౌట్) అండగా సంజూ లాంఛనం ముగించాడు. దాంతో.. గ్రూప్ 'ఏ' నుంచి టీమిండియా రెండో బెర్తు ఖరారు చేసుకోగాడ రెండుసార్లు ఛాంపియన్ వెస్టిండీస్ ఉసూరుమంటూ టోర్నీ నుంచి నిష్క్రమించింది.డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు ఆ ట్యాగ్‌ను నిలబెట్టుకుంటూ సెమీస్‌కు దూసుకెళ్లింది. సూపర్ 8లో దక్షిణాఫ్రికా చేతిలో అనూహ్య ఓటమితో బ్యాటింగ్ కూర్పును మార్చుకున్న టీమిండియా.. వరుసగా రెండు విజయాలతో ముందంజ వేసింది. ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్ నిర్దేశించిన 196 పరుగుల ఛేదనలో ఓపెనర్ సంజూ శాంసన్(97 నాటౌట్) అర్ధ శతకంతో చెలరేగగా లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. పొట్టి కప్ చరిత్రలో రికార్డు లక్ష్యాన్ని ఛేదించిన భారత్.. 5 వికెట్లతో కరీబియన్ జట్టును ఓడించి ఇంటికి పంపింది.

**అభిషేక్, ఇషాన్ విఫలమైనా..**

వెస్టిండీస్ నిర్దేశించిన భారీ ఛేదనలో భారత పవర్ ప్లేలోనే రెండు బిగ్ వికెట్లు కోల్పోయింది. ఫామ్‌లోకి వచ్చినట్టే అనిపించిన అభిషేక్ శర్మ(10) పేలవ షాట్‌తో పెవిలియన్ చేరాడు. అకీల్ హొసేన్ వేసిన తొలి ఓవర్లో ఏమాత్రం తొందరపడని అభిషేక్.. చివరకు అతడి ఉచ్చులో పడ్డాడు. అంతకుముందు సంజూ శాంసన్(97 నాటౌట్) లెగ్ సైడ్ రెండు భారీ సిక్సర్లు.. సంధించాడు. అభిషేక్ సైతం పెద్ద షాట్‌కు యత్నించి.. హిట్‌మైర్ చేతికి దొరికాడు. ఆ తర్వాత వస్తూనే రెండు ఫోర్లతో అలరించిన ఇషాన్ కిషన్(10)ను హోల్డర్ బోల్తా కొట్టించాడు.

# ఆసీస్ క్లీన్‌స్వీప్.. మూడో వన్డేలోనూ ఓడిన భారత్

సెంచరీతో కెరీర్‌ను ముగించిన హీలి

హోబర్ట్ : స్వదేశంలో భారత్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ జట్టు క్లీన్‌స్వీప్ చేసింది. వరల్డ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం వరుసగా మూడో వన్డేలోనూ ఓడి దారుణ పరాభవాన్ని మూటగట్టుకుంది. తన కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడిన ఆసీస్ సారథి అలిస్సా హీలి (98 బంతుల్లో 158, 27 ఫోర్లు, 2 సిక్సులు) భారీ శతకంతో రాణించగా బెత్ మూనీ (84 బంతుల్లో 106 నాటౌట్, 10 ఫోర్లు, 1 సిక్స్), జార్జియా వోల్ (62) రాణించారు. ఫలితంగా ఆ జట్టు 50 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 409 పరుగుల రికార్డు స్కోరు సాధించింది. బౌండరీల వర్షం కురిపించిన హీలి.. వోల్, మూనీతో కలిసి శతాధిక భాగస్వామ్యాలు నెలకొల్పడంతో ఆ జట్టు ప్రత్యర్థి ఎదుట భారీ లక్ష్యాన్ని నిలుపగలిగింది. లక్ష్య ఛేదనలో భారత జట్టు ఏ దశలోనూ ఆ దిశగా సాగలేదు. మరోసారి బ్యాటింగ్ వైఫల్యంతో 45.1 ఓవర్లలో 224 రన్స్‌కే కుప్పకూలి 185 పరుగుల తేడాతో భారీ ఓటమిని చవిచూసింది. స్నేహ్ రాణా (44), జెమీమా రోడ్రిగ్స్ (42) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించారు. వన్డే సిరీస్ ముగియడంతో ఇరుజట్ల మధ్య ఈనెల 6 నుంచి పెర్త్‌లో ఏకైక టెస్టు జరుగనుంది.



# ఇంకా బోణీ కొట్టని గుకేశ్



ఢిల్లీ : ప్రేగ్ ఇంటర్నేషనల్ చెస్ మాస్టర్స్‌లో తొలి విజయం కోసం వేచిచూస్తున్న వరల్డ్ ఛాంపియన్ డి. గుకేశ్‌కు నాలుగో రౌండ్‌లోనే నిరాశే ఎదురైంది. నాలుగో రౌండ్‌లో అతడు.. డేవిడ్ నవారా (చెక్ రిపబ్లిక్)తో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు.తొమ్మిది రౌండ్లుగా జరుగబోయే ఈ టోర్నీలో జోర్డెన్ (హాలండ్) నాలుగు గేమ్‌ల్లో మూడు గెలిచి 3 పాయింట్లతో అగ్రస్థానాన కొనసాగుతున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అరవింద్ చిదంబరం నాలుగో రౌండ్‌లో విన్సెంట్ కీమర్ (జర్మనీ) చేతిలో ఓడిపోయాడు.

# కోచ్ బాధ్యతలకు సెలవు..
# తప్పుకోనున్న జయసూర్య



కొలంబో: టీ20 ప్రపంచకప్‌లో సహ ఆతిథ్య దేశంగా ఉండి తమ అన్ని మ్యాచ్‌లనూ సొంత దేశంలోనే ఆడినా సూపర్-8 కూడా దాటలేకపోయిన శ్రీలంక క్రికెట్ జట్టుకు మరో ఎదురుదెబ్బ. సుమారు ఏడాదిన్నరగా ఆ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న హెడ్‌కోచ్ సనత్ జయసూర్య ఆ బాధ్యతల నుంచి తప్పుకునేందుకు సిద్ధమయ్యాడు.శనివారం పాకిస్థాన్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత అతడు విలేకరులతో మాట్లాడుతూ.. 'నా కాంట్రాక్ట్ జూన్‌లో ముగుస్తుంది. కానీ అంతకంటే ముందే నేను జట్టును వీడాలనుకుంటున్నాను. ఇదే విషయమై నేను శ్రీలంక క్రికెట్‌తో చర్చిస్తున్నా' అని తెలిపాడు. సూపర్-8లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడినందుకు గాను అతడు లంక అభిమానులకు క్షమాపణ చెప్పాడు.

# సింధు.. భయం భయంగా!

దుబాయ్ : ఈనెల 3 నుంచి బ్రిటన్‌లో మొదలుకాబోయే ఆల్‌ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ ఆడేందుకు గాను లండన్‌కు పయనమైన భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు.. దుబాయ్ విమానాశ్రయంలోనే ఆగిపోయింది. దుబాయ్‌లో అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులను ప్రయోగిస్తున్న వేళ.. దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లో తాత్కాలికంగా అన్ని సేవలను నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడే ఉన్న సింధు.. విమానాశ్రయానికి చేరువలోనే తమకు పెద్ద పేలుడు శబ్దం వినిపించడమే గాక దట్టమైన పొగ వ్యాపించడంతో తాము అక్కడ్నుంచి పరుగులు తీశామని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వీడియోలో పేర్కొంది. 'కొన్ని గంటల క్రితం మేం ఉన్న ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో భారీ పేలుడు సంభవించింది. నా కోచ్, సహాయక సిబ్బంది అక్కడ్నుంచి హుటాహుటిన పరుగులు తీశాం. అది మా అందరికీ భయానక క్షణం' అని తెలిపింది. అయితే ఇది జరిగిన కొద్దిసేపటికే దుబాయ్ విమానాశ్రయ అధికారులు, తమను సురక్షిత ప్రాంతానికి తరలించారని, తాము క్షేమంగా ఉన్నామని వీడియోలో పేర్కొంది. ఈ సందర్భంగా ఆమె విమానాశ్రయ అధికారులు, దుబాయ్‌లోని భారత హైకమిషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



## "ఆపిల్ పండు చెట్టుకు మరీ దూరంగా పడదు".. పూజా హెగ్డే ఆసక్తికర పోస్ట్

ప్రముఖ సినీ తార పూజా హెగ్డే సోషల్ మీడియా వేదికగా తన తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఒక ఆసక్తికరమైన 'త్రోబ్యాక్' ఫోటోను పంచుకున్నారు. అందులో పూజా తల్లిదండ్రులు ఒకే గ్లాసులో నుంచి రెండు స్ట్రాలతో జ్యూస్ తాగుతుండగా, చిన్నారి పూజా కూడా స్టైల్ గా అలాగే తాగుతూ కనిపించారు. ఈ ఫోటోను షేర్ చేస్తూ.. "ఆపిల్ పండు చెట్టుకు మరీ దూరంగా పడదు (పిల్లలకు తల్లిదండ్రుల పోలికలే వస్తాయి)" అనే అర్థం వచ్చేలా క్యాప్షన్ ఇచ్చారు. "హ్యాపీ యానివర్సరీ మామ్ అండ్ డాడ్.. లవ్ యూ ఆల్" అంటూ రెడ్ హార్ట్ ఎమోజీని జతచేశారు. కాగా, పూజా తండ్రి మంజునాథ్ హెగ్డే క్రిమినల్ లాయర్ కాగా, తల్లి లతా హెగ్డే ఇమ్యూనాలజిస్ట్ మరియు వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు. ఆమె సోదరుడు రిషబ్ ఆర్థోపెడిక్ సర్జన్‌గా పనిచేస్తున్నారు. ఇక తన వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకునే పూజా.. తాను తిరిగి షూటింగ్ మోడ్‌లోకి వచ్చినట్లు తెలిపారు. వెకేషన్ ముగించుకుని తిరిగొచ్చిన ఆమె, వ్యానిటీ వ్యాన్ నుంచి మిర్రర్ సెల్ఫీని పోస్ట్ చేస్తూ "బ్యాక్ హోమ్ అండ్ బ్యాక్ టు షూట్" అని పేర్కొన్నారు. అయితే ఏ సినిమా షూటింగ్ అనేది మాత్రం వెల్లడించలేదు. సినిమాల విషయానికి వస్తే.. పూజా హెగ్డే దళపతి విజయ్ సరసన 'జన నాయగన్' చిత్రంలో నటించారు. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం విజయ్ చివరి సినిమాగా భావిస్తున్నారు. అలాగే బాలీవుడ్ దర్శకుడు డేవిడ్ ధావన్ రూపొందిస్తున్న రొమాంటిక్ కామెడీ 'హై జవాని తో ఇష్క్ హోనా హై' చిత్రంలో వరుణ్ ధావన్ సరసన నటిస్తున్నారు. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్, మౌని రాయ్, శ్రీలీల వంటి భారీ తారాగణం నటిస్తోంది.


## "మోదీజీ కాపాడండి".. దుబాయ్ లో చిక్కుకున్న సోనాల్ చౌహాన్ విజ్ఞప్తి

**విమానాలు రద్దు కావడంతో చిక్కుకుపోయానని సోషల్ మీడియాలో పోస్ట్**

**హాలిడే ట్రిప్‌కు వెళ్లి యుద్ధం మధ్యలో అల్లాడుతున్న వైనం**

**సురక్షితంగా భారత్ చేర్చాలని ప్రధాని మోదీకి నటి విజ్ఞప్తి**

పశ్చిమ ఆసియాలో యుద్ధ జ్వాలల ప్రభావం సెలబ్రిటీలపై కూడా పడింది. హాలిడే ట్రిప్ కోసం దుబాయ్ వెళ్లిన నటి సోనాల్ చౌహాన్.. యుద్ధం కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో అక్కడే చిక్కుకుపోయారు. విమానాశ్రయాలు మూతపడటంతో ఆమె స్వదేశానికి తిరిగి వచ్చే మార్గం లేక ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ఆమె సోషల్ మీడియా వేదికగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి అత్యవసర విజ్ఞప్తి చేశారు. "గౌరవనీయ ప్రధాని మోదీ జీ.. ప్రస్తుత యుద్ధ సంక్షోభం కారణంగా నేను దుబాయ్‌లో చిక్కుకున్నాను. విమానాలు రద్దయ్యాయి, ఇంటికి రావడానికి వేరే దారి లేదు. దయచేసి నేను సురక్షితంగా భారత్ చేరుకోవడానికి సహకరించండి" అని ఆమె తన పోస్టులో కోరారు. కాగా, ఇప్పటికే భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కూడా దుబాయ్ విమానాశ్రయంలోనే చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. యుద్ధం కారణంగా అంతర్జాతీయ ప్రయాణాలు అస్తవ్యస్తం కావడంతో అక్కడ ఉన్న భారతీయులంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.








## అల్లు శిరీష్‌ను పెళ్లికొడుకును చేసే కార్యక్రమం... ప్రత్యేక ఆకర్షణగా విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న

**అట్టహాసంగా మొదలైన అల్లు శిరీష్ పెళ్లి వేడుకలు**

**పెళ్లికొడుకు ఫంక్షన్‌లో పాల్గొన్న కొత్త జంట రష్మిక-విజయ్**

**హాజరైన అల్లు అర్జున్, రామ్ చరణ్**

**మార్చి 6న కుటుంబ సభ్యుల సమక్షంలో శిరీష్ వివాహం**

టాలీవుడ్ యువ హీరో, అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీష్ త్వరలో ఓ ఇంటివాడు కానున్నాడు. తన ప్రేయసి నయనికా రెడ్డితో మార్చి 6న శిరీష్ ఏడడుగులు వేయనున్నాడు. ఈ క్రమంలో అల్లు వారింట పెళ్లి సందడి ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం అల్లు శిరీష్‌ను పెళ్లికొడుకును చేసే వేడుక అత్యంత వైభవంగా జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను శిరీష్ సోషల్ మీడియాలో పంచుకున్నాడు. ఈ వేడుకలో ఇటీవల వివాహం చేసుకున్న కొత్త జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిద్దరూ నూతన వరుడిని ఆశీర్వదించి సందడి చేశారు. అలాగే అల్లు అర్జున్-స్నేహ రెడ్డి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్-ఉపాసన దంపతులు, నందమూరి బాలకృష్ణ అర్ధాంగి వసుంధర కూడా హాజరై కాబోయే వరుడికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందే శిరీష్ నివాసంలో పసుపు దంచే కార్యక్రమంతో పెళ్లి పనులు సాంప్రదాయబద్ధంగా మొదలయ్యాయి. మార్చి 6న కేవలం కుటుంబ సభ్యులు, మిత్రుల సమక్షంలో ఈ వివాహం జరగనుంది. అయితే, సినీ పరిశ్రమ ప్రముఖుల కోసం మార్చి 2న (రేపు) అల్లు స్టూడియోస్‌లో భారీ ప్రీ-వెడ్డింగ్ పార్టీని ఏర్పాటు చేసినట్లు శిరీష్ స్వయంగా వెల్లడించారు. "నయనిక నేను మార్చి 6న పెళ్లి చేసుకుంటున్నాం. కానీ మార్చి 2న ఇండస్ట్రీ మిత్రుల కోసం గ్రాండ్‌గా ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్ జరుపుకుంటున్నాం" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ఫిబ్రవరి 26న ఉదయపూర్‌లో ఒక్కటైన రష్మిక-విజయ్ జంట మార్చి 4న హైదరాబాద్‌లో తమ వెడ్డింగ్ రిసెప్షన్ నిర్వహించనున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com